# : రిక్షావాలా! :

♦ రచయిత్రి: ఎస్. కమలకుమారి ♦



రిక్షా ఒక చెట్టుక్రింద ఆపి ఆ రోజువచ్చినడబ్బు లెక్క చూచుకున్నాడు జోగులు.

దీని సిగ దరగ! అద్ది డబ్బులికే అర్థ రూపాయ తక్కువ! ఈ దినం ఇంటికాడ కూడు సున్నన్నమాటే! అద్దె ఖచ్చితంగా కట్టకపోతే ఆ సన్నాసి పానాలీస్తాడు. ఎట్టాగో ఏట్లో ఇంకో గంటలో రిక్షా ఇచ్చెయ్యాలి. ఈ రోజుకి ఇంతే!

ఆ రోజు బత్తానికి డబ్బుల్లేక పోవడంతో మదనపడుతున్నాడు జోగులు.

'ఓయ్! రిక్షా!

'ఒత్తన్నా బాబయ్యా.!

'పూర్ణా బజారుకి వస్తావా?'

'ఒత్తానండీ, రూపాయిన్నర ఇప్పించండి!'

'రూపాయిన్నరే! మీ నోటికి హద్దుల్లేవయ్యా! మూడు పావలా లిస్తా.'

'నేదు బాబూ, రూపాయిపావలా ఇప్పించండి.'

'ఆఖరిమాట. రూపాయి ఇస్తా వస్తావా? వెళ్లిపోవడాన్కి సిధపడ్తూ అడిగాడా పెద్ద మనిషి.'

'రండి బాబూ!' రిక్షా ముందుకి లాగాడు జోగులు! ఉదయంనుండి రెండుమూడుసార్లు టీ తప్ప ఏమీ లేకపోవటంవల్ల కాళ్ళు తడబడ్డాయి. కాస్త తమాయించుకుని 'ఎక్కండి బాబూ' అన్నాడు.

*  *  *  *

'ఏరా జోగులూ! ఎలా ఉంది బేరం'

'ఏదో బాబూ! మీదయ! ఈరోజు బేరాలే తగ్గేదు.' అద్దె డబ్బులు చేతిలో పెడుతూ అన్నాడు జోగులు.

'ఆఁ! మీ మాటకేంలే!' అంటూ లోని కెళ్ళటానికి సిధమయిన సన్యాసయ్యని చూసి 'బాబూ'! అన్నాడు జోగులు.

ఏరా! మరేం నేదు బాబూ! ఒక్క రూపాయి ఇప్పించండి! ఈ దినం నూకల్లేవు.

. ఏంటిరా! ఇక్కడేమయినా డబ్బులు మూలుగుతున్నాయనుకున్నావా? వెళ్లు. నిన్ననేగా రెండు రూపాయలిచ్చాను. మారుమాటకి అవకాశం ఇవ్వకుండా లోనికి వెళ్ళిపోయాడు సన్యాసయ్య.

హుఁ! డబ్బు కళ్ళు కప్పేస్తుంది! పెద్దోళ్ళ డబ్బుకే హృదయం రాతితో సమానం! అనుకుంటూ తలగుడ్డ దులిపి భుజంమీద వేసుకుని బయల్దేరాడు జోగులు.

*  *  *  *

ఉన్న అరరూపాయితో మూడు పావుల నూకలు గొని ఇంటికి వచ్చేడు. ఇంట్లో అడుగుపెట్టేసరికి చంటాణ్ణి ఒళ్ళో పెట్టుకొని ఏడుస్తోంది రంగి.

రంగీ. చిన్నాడి కేటయింది?

మావాఁ! భోరునండి రంగి. చూడుమువాఁ ఒళ్ళెలా కాలిపోతందో! ఈ దినం అయినా ఈ మందిప్పిచ్చు అంటూ డాక్టరుబాబు కోపం చేశాడు, ఎట్టమావా!

ఆ బాబుగారి కాల్లపడి 'ఒక్క 10 రూపాయలు పట్రా!' తొందరచేసింది రంగి.

రంగీ నీ కేమయిన ఎర్రా! ఆ బాబు డబ్బిస్తాడా? ఉత్తమాటే! ఓరం దినాలై నేనడక్కనేనా ఇవ్వంది. ఒద్దు రంగీ. ఆడికి నేపోను.

'మావాఁ పట్టువలలకి పోతే బిడ్డకి పానం దక్కదు ఏణ్ణించయినా పట్రా! ఎల్లుమావాఁ!'

ఈ గలభాకి పుత్రాడు లేచి ఏడుపు ప్రారంభించాడు. చిన్నగా మూలుగుతున్నాడు.

ఏదో నిర్ణయానికి ఒచ్చినవాడిలా బయటకు పరిగెత్తేడు జోగులు. కనుచీకటి పడుతోంది.

ఎక్కడికో ప్రయాణమవుతున్న సన్యాసయ్యకాళ్ళని పరుగునవెళ్ళి చుట్టేశాడు.

'బాబూ! కనికరించాలి! నా బిడ్డడికి ప్రానబిక్షి పెట్టండి.'

'ఏమయింది జోగులూ! వదులు, వదులు.' దూరంగా జరిగేడు సన్యాసయ్య. మరి కాస్సేపువుంటే వారి పేదరికం తన కెక్కడ అంటుతుందో అన్నట్టుగా!

'తమరు గొప్పోరు! మారాజులు! నామీద కనికారం సూపి ఒక్క పది రూపాయలు ఇప్పించండి'

లేదని చెప్పాగా! మళ్ళీ...విసుక్కున్నాడు సన్యాసయ్య.

బాబూ! గర్జించాడు జోగులు. ఇక సహనం చూపించలేక పోయాడు. 'బాబూ! పెద్దోరని మర్యాదగా అడుగుతంటే, మీకు నెక్కు నేకండా ఉంది! ముందు మర్యాదగా డబ్బు ఇస్తారా? అనేసరికి...కాళ్ళు దడదడలాడాయి సన్యాసయ్యకి. లేని ధైర్యం తెచ్చుకుని బింకంగా.

'జోగులూ! చంపుతావా? నన్ను బెదిరిస్తున్నావా? నేను తలుచుకుంటే.....

'చాలించు.మర్యాదగా డబ్బుతీయ్. నేకపోతే మంచోళ్ళకి నేనెంత మంచోడినో నీలాంటోళ్ళకి అంత సెడ్డోడినే! ఊc! బేగితీయ్! చింత నిప్పుల్లా మండుతున్నాయ్ కళ్ళు.

మరొక్కక్షణం ఆలస్యమయితే...... ......ఏమైపోతుందేమో అన్నట్లు భయపడ్డాడుసన్యాసయ్య.

ఆc! నీకు కోపం చాలా ఎక్కువగా ఉన్నట్టుంది జోగులు! సరేలే ఉండు తెస్తాను.

'ఒసే! అచ్చీ! కాసిని నిమ్మకాయ నీళ్లు తెచ్చి జోగులికియ్యి.'

'బాబూ! ఆడపానాల మీదుండి, రేపు రిక్షాకొచ్చినపుడు ఆ నీళ్ళేయో ఇద్దురుగాని అలీసం అయితే నాథం లేదు. బేగికానీండి.' అప్పటికి కాస్త తాగిన మైకం తగ్గతోంది జోగులికి.

'ఊc! జోగులూ! ఇప్పుడు కాదు. సమయంరానీ, ఈ రోజుని మాత్రం మరిచిపోను.' ఎలా ప్రతీకారం చేయాలా అని ఆలోచించుకుంటూ గుమ్మం దాటాడు.

బాబూ! జోగులి కంఠం విని వెనక్కి తిరిగాడు.

'ఈ ఇసయం పోలీసోళ్ళదాకా ఎళ్లిందా, నిన్ను... నేను జైల్లో కెళ్ళేది. గాపకముంచుకుని మరీ కదులు.'

చిన్న చిర్నవు ఒచ్చింది సన్యాసయ్య గుబురు మీసాల్చాటినుండి.

ఒరే జోగులూ! నన్ను ఓడించేవురా! మీ అమ్మగారూ నాతో పందెం వేశారు. ఏంటో తెలుసా? నువ్వు చాలా అమాయకుడవని, అసలు కోపంలేదని, ఇంకా ఏదో అనబోతూ జోగులి ముఖంచూసి ఆగిపోయాడు.

'సరి! సరి! నీకు అర్జంటుగా డబ్బుకావాలి కదూ. ఉండు తెస్తా.'

తిరిగి వచ్చి 20 రూపాయలు చేతిలోపెట్టి, వేగం వెళ్ళు! కావల్సినమందు లేవో ఇప్పించు. ఉదయాన్నే ఒచ్చేయ్! అంటూ సమాధానంకోసం ఎదురుచూడకుండా త్వరత్వరగా కారులో కూర్చుని 'పోనీయ్' అన్నాడు.

* * * *

దోసిట్లో ఉన్న 20 రూపాయల మీద టపటప కన్నీటిబొట్లు రాలాయ్. 'రంగీ! తప్పునేసా నీరోజు ఆ బాబు మాదొడ్డ మణిషి. ఏదో కోపంలో రెండు మాటలాడినా క్షమించి డబ్బిచ్చారు.

ఔను మావాc! అందుకే ఈపాటి కూడయినా తింటన్నాం! పోనీలే మావాc! జరిగింది మర్చిపో. బేగెల్లి ఈ మందొట్టుకురా! అంటూ చీటీ చేతిలో పెట్టింది రంగి.

ఒక నెల్లాళ్ళకి చంటాడు నెమ్మదిగా తేరుకున్నాడు. రోజులు దొర్లిపోతున్నాయి. ఆనాటి సంఘటన జోగులు మర్చిపోయినా సన్యాసయ్య మర్చిపోలేదు. కానీ సరైన అవకాశంకోసం ఎదురుచూస్తున్నాడు.

ఏదో ఆలోచిస్తున్న సన్యాసయ్య దగ్గరికి రిక్షా ఆపి గబా గబా వచ్చాడు జోగులు:

బాబయ్యా!

ఊc!

ఈ దినం లాట్రీ ఫలితాలు వచ్చాయంట గందా. తసింత సూస్తారేటి?

ఏంటి? నువ్వు లాట్రీ టికెట్టు ఎప్పుడు కొన్నావోయ్. అంటే?

అహా! మరేం కాదు. రిక్షా అద్దె పోగా సూకలకే

Tel : "FRACTIONAL" Phone : 24909

- SIMPLE CONSTRUCTION
- RELIABLE OPERATION
- SILENT RUNNING

S K M-Sin le Phase Motors.
S K P-Self riming Centripetal Pumps.
S KM/S K P Unit Electric Pumping Sets

EACH UNIT IS THOROUGHLY TESTED
BEFORE DESPATCH
FOR DETAILS
PLEASE CONTACT MANUFACTURERS :

SREE KRISHNA FOUNDRY
PAPANAIKENPALAYAM
COIMBATORE-18.

Phone: 54 & 254 with PBX Extensions
Estd. 1936
Grams: "CORONATION"

# THE CORONATION LITHO WORKS

DHARMAVILLA BUILDINGS, POST BOX No-2.

**SIVAKASI.**

*Wish you all our Deepavali Greetings*

Our 1972 Picture calendars are ready for sale.
Please order for your requirements through our agent or direct to us.

*Bombay Office:*
**204-A, Khetwadi back Road,**
**Bombay-4.**
Phone: 357737

*Madras Office:*
**"Thanjai illam" Ist floor,**
**No-3, Sami Reddy St.,**
**Egmore, Madras-8**
Phone: 20690

మిగలలేదని రోజా ఏడ్చేవాడివి కదా? అనే చిన్న అను......

అదా! బాబయ్యా!

* * *

ఒకనాడు............

ఆ రోజు అమ్మోరి జాతర! మహాగిరాకీగా ఉంది. అప్పుడే ఒక బేరం దింపి వెనక్కి వస్తున్న జోగులికి సింగడు ఉస్సురంటూ రిక్షా దిగడం కన్పించింది.

'ఏరా! సింగా! ఏటయింది?'

అః! ఏటుంది! టైరు పేలి పోనాది. సర్లే. ఈర్ని బజార్లో దింపిరా! అన్నాడు.

రండి! బాబూ.

బజార్లో దిగిన ఆ ఆసామి ఒక రూపాయినోటు చేతిలో పెట్టాడు.

ఆ రూపాయి చేతబట్టి ఇటు తిరిగిన జోగులు కాస్త ఆగాడు.

'చూడండి! మీ అదృష్టానికి పరీక్ష! ఒక రూపాయి పావలా పెడితే లక్షలు మీది కావచ్చు. రోజా ఎంతో మందిని లక్షాధికారులను చేసింది. ఏమో. ఎవరు చూడొచ్చారు. మీరు కూడా వారిలో ఒకరవ్వవచ్చు! త్వర పడండి! రండి! కొంచెమే టికెట్లు ఉన్నాయ్! అంటూ వివిధ రాష్ట్రాల లాటరీల గురించి, బహుమతుల వివరాలతో అరిచే మైకు శబ్దం జోగుల్ని ఆ కాస్త సేపూ ఆపింది.

'ఎహవలు! మరి అట్టయితే తనూ ఒక టికెట్టుకొని లచ్చాధికారి కావచ్చుగా! అన్నీ ఏకాతే! దొంగదవలు.' నోరారా తిట్టేశాడు.

అలాకాదు జోగులూ! ఏమో ఎవరు చెప్పొచ్చారు. నీచేతికి ఆ రేఖ ఉందేమో? నీ రంగిని కార్లో తిప్పే యోగం నీకుందేమో? ఎందుకు ప్రయత్నించరాదు. ఈ గిరాకీ బాగా ఉందికదా! అయినా ఈ రూపాయ నీ కొస్తాదని నువ్వనుకున్నావా? ఈ ఒక పాలి ప్రయత్నించు నీ రంగి రోజూ అడిగే గులాబీ రంగు పెద్ద జరీచీర కొనొచ్చు. ఇంకా చిన్నోడిని ఇంగిలీసు బడిలో పెట్టొచ్చు! ఇంకా... ఇంకా......అంతరాత్మ బోధలకి లొంగిపోయాడు, వెంటనే వెళ్లి మరో పావలాతీసి, చేతికొచ్చిన టికెట్టు కళ్లుమూసుకుని ఎంకన్నని తలచి తీసాను!

అదీ బాబు సంగతి.

'మంచిపని చేశావోయ్ జోగులూ! కానీ! ఏదా టికెట్టు, ఇట్లా తే!

ఒసే లచ్చీ, ఈరోజు పేపరు ఆ టేబీలు మీదుం టుంది, ఇలా తే.

ఆఁ! ఏదీ! నీ నంబరు. జె. 01725.

జోగులూ!

బాబయ్యా!

నీ పుణ్యం వుచ్చిందయ్యా! ఫస్టు ప్రయిజ్ లక్షరూ పాయలు నీ కొచ్చాయ్.

బాబూ మీరు సెప్పేది నిజమా?

అవునయ్యా! జోగులూ, ఇక అంతదూరంలో కింద గుడ్డేసుకొని నీవు కూర్చోనక్కరలేదు! నాతో సమంగా కూర్చోవచ్చు. కారు కొంటె...... ఇటు చూసిన సన్యాసయ్యకి జోగులు కన్పించలేదు గానీ అతడి తలగుడ్డ కన్పించింది.






రంగీ! సంతోషం పట్టలేని వణుకు ఆ కంఠంలో ఉంది. ఏం మావాఁ? మా కులాసగున్నావే? సుక్కెక్కువయిం దేటి?

ఛూ.తే! ఇక ఈనాటు సారా నాకెందుకేప్! మంచి దొరబాబుల సారా తాగుతా! తెల్సా!

ఆహా! మోలావు గుండే యవ్వారం! ఏటికత! చిన్నగా నవ్వుతూ అంది రంగి.

రంగీ! మరి...మరి నాకు ఆహ మనకే లాటరీలో ఫస్టు పయిజు ఒచ్చినాది! సెప్పు, నీకేం కావాల? వుతే. చిన్నా, ఇక సూడు నాసామి రంగా! నారికాలో తీస్కెళ్ళి బడికి బాబుగారి పిల్లోళ్ళ ఇస్కూల్లో నిన్ను చేరుత్తా! ఇంట న్నావా ఎదవాయ్! ఏదో తెలిసినట్లే చోని నోరు తెరిచి నవ్వాడు చిన్నోడు.

'ఎట్టెట్టా? అందుకా ఈ సంబర మంతా! మా బాగుంది! దాచుకుందామన్నా దాగని ఆనందం ఆ ముఖంలో తాండవిస్తోంది.

'జోగులు మావా! చిన్నగా ఎవరో పిలిచారు!

'ఆ హెఁ! ఎవరది?'

నేను మావాఁ! లచ్చిని. బాబుగారు నిన్ను పిల్చుకు రమ్మన్నారు.

'ఎందుకు'? అన్న ప్రశ్న జోగులు నోటినుండి రాలేదు. తానాలో 8 గం॥ కొట్టారు.

'మావాఁ! ఇపుడెందుకు పిల్సినారంటవ్'? ఏమో? ఎవరికి తెల్సు! బద్రంగా తలుపేసుకో! నే బేగి గొచ్చేత్తా!

* * * *

రావయ్యా! జోగులూ! రా! టిక్కెట్టయినా తీసుకో కుండా పరిగెట్టావ్! ఇంద!

అవును బాబూ! ఆ ఆనందంలో ఏదే ఎర్రెక్కింది.

సహజమేలే! తీసుకో! అంటూ ఫలహారపు పళ్ళెం ముందుకి తోసాడు సన్యాసయ్య!

నాకెందుకు బాబూ ఇయ్యన్ని?

ఎందుకేమిటోయ్! మా కంపెనీలో నీవు లాటరీ వస్తే మరి అగౌరం మాది కాదోయ్!

బాబూ!

అవునయ్యా! జోగులూ! ఊఁ! కానీ! చీకటి పడిపోయింది మరి ఇంటి కెళ్ళవా?

బాబూ! తమరు మన్నిస్తే యియ్యన్ని నా గుడ్డలో కట్టుకుపోతా! నాకు తింటానికి మనసురాలేదు!

ఊఁ! చిన్నగా నవ్వేడు సన్యాసయ్య! అంతేనా? ఇంకేదయినా కారణమా?

మీరనేదేటి బాబూ! కాస్త గాభరాపడ్డాడు జోగులు.

ఆఁ! ఏం లేదు, వాటిల్లో ఏదైనా కలిపానని అనుమానపడ్డావేమోనని...........

'ఎంత మాటన్నారు బాబూ! నా కట్టాంటి అనుమానానే నేవు. కానీ బాబూ మనసు పొంగిపోతోంది! అందుకే తినాలని లేదంటూ! అంతేగానీ మీ మైె అనుమానవాఁ? తప్పు బాబూ: ధర్మ పెబువులు, అట్టంటే నాకు పుట్టగతులుంటయా బాబయ్యా?' చెంపవేసుకున్నాడు జోగులు.'

ఆ... ..ఆ......! చాల్లేవోయ్! పెద్ద ఉపన్యాసం దంచేవు. సరేకానీ! నీ ఇష్టం వచ్చినట్లే చేయి.

మంచిది బాబూ! వొత్తా! నమస్కారం!

ఆఁ... ..మంచిది! వెళ్లిరా!

*  *  *

చుట్టా నోట్లో పెట్టినడుస్తున్నాడు జోగులు. కాళ్లు గాలిలో తేలిపోతున్నాయ్! దగ్గరున్న చిల్లర డబ్బుల్తో ఆఖరిసారిగా నాటుసారా తాగా లన్పించడంతో ఫుల్‌గా ఎక్కించేశాడు!

ఎదురుగా మసక మసకగా గుడిసెల్లో దీపాలు కన్పిస్తున్నాయ్!

టపటపా రెండుమూడు చినుకులు పడ్డాయ్!

దీన్ని గదరగ! పాడోన ఇపుడే రావాలా? విసుక్కుని అడుగులు చురుగ్గా వేస్తున్నాడు జోగులు!

తల పగిలినట్లనిపించింది! మరో రెండు దెబ్బలు వరసగా తలమీదపడ్డాయి. అమ్మా! అన్న కేక నోటిలోంచి బయటకి రాలేదు! అక్కడే తెలివితప్పి క్రిందపడ్డాడు! ఆ ఇద్దరు వ్యక్తులు తొందరగా అతనిజేబులూ అవీ వెతికి దొరికినవాటితో పరుగు ప్రారంభిచేరు.

తెలివి వచ్చేసరికి ఆస్పటల్లో ఉన్నాడు జోగులు. ఎదురుగా రంగి ఏడుస్తూ ఉంది!

'రంగీ! ఏడుత్తున్నావా?'

నేదు మావాఁ! ఇంతమందు తాగు! సంభాళించుకుంది రంగి! అవును గానీ రంగీ! నే నిక్కడి కెలాగొచ్చేను?

'రేతిరి సారా బడ్డీనుండీ వత్తున్న సింగడు, రావన్నలకి రగతంలో ఉన్న నువ్వు ఆ పడ్డావంట! సేతుల మీద ఏసి తీసుకొచ్చారు.'

నెప్పిగా ఉందా మావాఁ?

'అబ్బే! నేదు రంగీ!' పళ్ళబిగువున బాధను అదుముతూ అన్నాడు!

*  *  *

సార్! పేపరు! వసారాలో విసిరేసి పేపరు కుర్రాడు వెళ్ళాడు.

పేపరు అందుకున్న సన్యాసయ్య దృష్టి అనుకోకుండా వెనుక పేజీలు ఉన్న ప్రకటన మీదపడింది!

'నిన్నటి లాటరీ ఫలితాలలో ఫష్టుప్రైజు వచ్చిన నంబరు తప్పుగా పడిందని, ఆనంబరు 'జి' సీరీస్‌లోని దని, అచ్చుపొరపాటుగా పడిందని' ఆ ప్రకటన సారాంశం.

చేతిలోని పేపరు తనకు తెలీకుండానే జారిపోయింది. కళ్ళముందు అస్పష్టంగా బేండేజీలతో ఉన్న జోగులు ముఖం కదలాడింది.

మరుక్షణంలో జోగులు ముందున్నాడు సన్యాసయ్య!

'నమస్కారం బాబూ!' లేవడానికి ప్రయత్నిస్తూ అన్నాడు జోగులు!

ఆ! ఆ! లేవకు జోగులు! పడుకో! పడుకో!

'కూర్చోండి బాబుగారూ!' స్టూలు ముందుకి లాగింది రంగి.

'జోగులూ నన్ను క్షమిస్తావా?

ఏటి బాబూ! ఏటయింది!

'జోగులూ! నేను స్వార్థపరుడిని కూటికి గతిలేని నువ్వు లక్షాధికారి కావటం నాకు ఈర్ష్య కల్గించింది. కాకూడదు. నువ్వు లక్షాధికారి కాకూడదు! నాతో సమానస్థాయికి, నాక్రింద పనిచేసే కూలీవాడు చేరటం నామనస్సంగీకరించలేదు! అందుకే! అందుకే నేనే నిన్ను కొట్టించా జోగులూ! చెప్పు జోగులూ నన్నుమన్నిస్తావా?'

బాబూ! మీ తప్పు మీరు తెల్సుకున్నారు! ఇకంతకంటె ఏం కావాల? పోనీండి బాబూ! జరిగింది మర్చిపోండి!'

కానీ జోగులూ! నాలో ఈ మార్పుకి, ఈ పశ్చాత్తాపానికి కారణం తెలిస్తే ఈ మాటనలేవు.

సెప్పండి బాబూ!

ఏంటంటే, నీకు......నీకు లాటరీ రాలేదు జోగులూ! నిన్న నంబరు తప్పుగా పడిందట.

'పోనీ బాబయ్యా! పాపాలతో ఆటాడే ఆ పాపిష్టి డబ్బు రాకపోవడం మంచిదయింది!' మధ్యలో రంగి కలగ జేసుకుంది!

జోగులు మనసు చివుక్కుమంది! నిన్నంతా తన సంతోషానికి కారణమయి, ఈ దినం ఈ కట్టతో ఇక్కడ ఉండాన్కి కారణమయిన ఆ డబ్బు తనకి రాలేదు! ఆ అదృష్టమంతుడు వేరే ఎవరో! తను మాత్రం కాదు! ఈ జనమలో కాలేదు! రంగికి గులాబీరంగు జరీ చీర కొనలేడిక! చిన్నాడిని, ఉన్న ఒక్కడిని ఇంగిలీసు ఇస్కూల్లో చేర్చలేడు. నీరసం ఎక్కువైనట్టనిపించింది! పెదవులపై ఒక శుష్క మందహాసం ఒచ్చింది! సొమ్మసిల్లినట్లయి మూసుకున్న జోగులు కళ్ళముందు తన రిక్షా నవ్వినట్లనిపించింది.